"మధురమైన పిల్లలూ - మీరు చాలా రాయల్ విద్యార్థులు,
మీరు తండ్రి, టీచర్ మరియు సద్గురువు స్మృతిలో ఉండాలి, అలౌకిక సేవ చేయాలి"

ప్రశ్న:- ఎవరైతే తమను తాము అనంతమైన పాత్రధారులుగా భావిస్తూ నడుచుకుంటారో, వారి గుర్తులను వినిపించండి?

జవాబు:- వారి బుద్ధిలో ఎటువంటి స్థూల లేక సూక్ష్మ దేహధారుల స్మృతి ఉండదు. వారు ఒక్క తండ్రిని మరియు శాంతిధామమైన ఇంటిని స్మృతి చేస్తూ ఉంటారు, ఎందుకంటే గొప్పదనమంతా ఒక్క తండ్రిదే. ఏ విధంగా తండ్రి మొత్తం ప్రపంచమంతటికీ సేవ చేస్తారో, పతితులను పావనముగా తయారుచేస్తారో, అలా పిల్లలు కూడా తండ్రి సమానముగా సేవాధారులుగా అవుతారు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. నా ఏ నడవడికా దేహాభిమానముతో కూడినదిగా ఉండకూడదు అని సదా ధ్యానము ఉండాలి. చాలా సాధారణముగా ఉండాలి. ఏ వస్తువు పట్ల మమకారము పెట్టుకోకూడదు. చెడు సాంగత్యము నుండి స్వయాన్ని సంభాళించుకోవాలి.
2. స్మృతి చేసే విషయములో శ్రమించడం ద్వారా సర్వ కర్మ బంధనాలను సమాప్తము చేసుకుని కర్మాతీతముగా అవ్వాలి. తక్కువలో తక్కువ ఎనిమిది గంటలు ఆత్మాభిమానిగా ఉంటూ సత్యాతి, సత్యమైన ఈశ్వరీయ సేవాధారులుగా అవ్వాలి.

వరదానము:- విశాల బుద్ధి, విశాల హృదయము ద్వారా నా వారు అన్న అనుభూతిని కలిగించే మాస్టర్ రచయిత భవ

మాస్టర్ రచయిత యొక్క మొదటి రచన - ఈ దేహము. ఎవరైతే ఈ దేహము యొక్క యజమాని స్థితిలో సంపూర్ణ సఫలతను ప్రాప్తి చేసుకుంటారో, వారు తమ స్నేహము మరియు సంపర్కము ద్వారా సర్వులకు - వీరు నా వారు అన్న అనుభవాన్ని కలిగిస్తారు. అటువంటి ఆత్మ యొక్క సంపర్కము ద్వారా సుఖము, దాతాతనము, శాంతి, ప్రేమ, ఆనందము, సహయోగము, ధైర్యము, ఉత్సాహము, ఉల్లాసము, ఇలా ఏదో ఒక విశేషత అనుభూతి అవుతుంది. అటువంటివారినే విశాల బుద్ధి, విశాల హృదయము కలవారు అని అంటారు.

స్లోగన్:- ఉల్లాస-ఉత్సాహాలు అనే రెక్కల ద్వారా సదా ఎగిరే కళ యొక్క అనుభూతి చేస్తూ వెళ్ళండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

సంకల్ప శక్తిని జమ చేసుకుని శ్రేష్ఠమైన సేవకు నిమిత్తులుగా అవ్వండి

స్వయాన్ని శ్రేష్ఠ సంకల్పాలతో సంపన్నముగా చేసుకునేందుకు ట్రస్టీగా అయ్యి ఉండండి, ట్రస్టీగా అవ్వటము అనగా డబల్ లైట్ ఫరిస్తాగా అవ్వటము. ఇటువంటి పిల్లల ప్రతి శ్రేష్ఠ సంకల్పము సఫలమవుతుంది. ఒక్క శ్రేష్ఠ సంకల్పము పిల్లలది మరియు వేలాది శ్రేష్ఠ సంకల్పాల ఫలము బాబా ద్వారా ప్రాప్తిస్తుంది. ఒకటికి వెయ్యి రెట్లు లభిస్తుంది.

"మధురమైన పిల్లలూ - మీ ఈ జీవితము చాలా చాలా అమూల్యమైనది, ఎందుకంటే మీరు శ్రీమతముపై విశ్వసేవను చేస్తారు, ఈ నరకాన్ని స్వర్గముగా చేస్తారు"

ప్రశ్న:- సంతోషము మాయమయ్యేందుకు కారణము మరియు దానికి నివారణ ఏమిటి?

జవాబు:- 1. దేహాభిమానంలోకి రావడము కారణముగా సంతోషము మాయమైపోతుంది, 2. అలాగే మనసులో ఎప్పుడైనా ఏదైనా సంశయం ఉత్పన్నమైనా కూడా సంతోషం మాయమైపోతుంది, అందుకే బాబా సలహా ఇస్తున్నారు, ఎప్పుడైనా ఏదైనా సంశయము ఉత్పన్నమైతే వెంటనే బాబాను అడగండి. దేహీ-అభిమానులుగా ఉండే అభ్యాసము చేసినట్లయితే సదా సంతోషముగా ఉంటారు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్థూల, సూక్ష్మ సేవలను చేసి అపారమైన సంతోషాన్ని అనుభవం చేసుకోవాలి మరియు చేయించాలి. నడవడిక మరియు అన్నపానాదులలో చాలా రాయల్టీని ఉంచుకోవాలి.
2. అమరలోకములో ఉన్నత పదవిని పొందేందుకు పవిత్రముగా అవ్వడముతోపాటుగా దైవీ గుణాలను కూడా ధారణ చేయాలి. తమ లెక్కాపత్రాన్ని చూసుకోవాలి - మేము బాబాను ఎంతగా స్మృతి చేస్తున్నాము? అవినాశీ జ్ఞాన రత్నాల సంపాదనను జమ చేసుకుంటున్నామా? ధారణ జరిగేందుకు వీలుగా చెవులు శుద్ధముగా అయ్యాయా?

వరదానము:- సేవ చేస్తూ స్మృతి యొక్క అనుభవాల రేస్‌ను చేసే సదా లవలీన ఆత్మ భవ

స్మృతిలో ఉంటారు కానీ స్మృతి ద్వారా ఏ ప్రాప్తులైతే జరుగుతాయో, ఆ ప్రాప్తుల అనుభూతిని ముందుకు తీసుకువెళ్తూ ఉండండి, దాని కొరకు ఇప్పుడు విశేషముగా సమయం కేటాయించండి మరియు అటెన్షన్ పెట్టండి, దాని ద్వారా వీరు అనుభవాల సాగరములో మైమరచిపోయి ఉన్న లవలీన ఆత్మ అన్నది తెలియాలి. ఏ విధంగా పవిత్రత మరియు శాంతితో కూడిన వాతావరణము యొక్క అనుభవమవుతుందో, అలా - వీరు శ్రేష్ఠ యోగి మరియు లగనములో నిమగ్నమై ఉన్నవారు అని అనుభవమవ్వాలి. జ్ఞానము యొక్క ప్రభావము ఉంది కానీ యోగము యొక్క సిద్ధి స్వరూపము అనుభవమవ్వాలి. సేవ చేస్తూ కూడా స్మృతి యొక్క అనుభవాలలో మునిగిపోయి ఉండండి, స్మృతి యాత్ర యొక్క అనుభవాల రేస్‌ను చేయండి.

స్లోగన్:- సిద్ధిని స్వీకరించడము అనగా భవిష్య ప్రారబ్ధాన్ని ఇక్కడే సమాప్తము చేయడము.

అవ్యక్త ప్రేరణలు

సంకల్ప శక్తిని జమ చేసుకుని శ్రేష్ఠమైన సేవకు నిమిత్తులుగా అవ్వండి

ఎంతెంతగా పిల్లలైన మీరు శ్రేష్ఠ సంకల్పాల శక్తితో సంపన్నముగా అవుతూ ఉంటారో, అంతగానే శ్రేష్ఠ సంకల్పాల శక్తిశాలి సేవ యొక్క స్వరూపము స్పష్టముగా కనిపిస్తుంది. మమ్మల్ని ఎవరో పిలుస్తున్నారు, దివ్య బుద్ధి ద్వారా, శుభ సంకల్పాల ద్వారా పిలుపు వస్తుంది అని ప్రతి ఒక్కరూ అనుభవము చేస్తారు. కొందరేమో దివ్య దృష్టి ద్వారా బాబాను మరియు స్థానాన్ని చూస్తారు. ఈ రెండు రకాల అనుభవాల ద్వారా చాలా తీవ్రగతితో తమ శ్రేష్ఠమైన ఆశ్రయ స్థానానికి చేరుకుంటారు.

"మధురమైన పిల్లలూ - తండ్రి మీకు జ్ఞాన రత్నాలను ఇవ్వడానికి వచ్చారు, తండ్రి మీకు ఏదైతే వినిపిస్తున్నారో లేక అర్థం చేయిస్తున్నారో అది జ్ఞానము, జ్ఞాన రత్నాలను జ్ఞానసాగరుడు తప్ప ఇంకెవ్వరూ ఇవ్వలేరు"

ప్రశ్న:- ఆత్మ విలువ తక్కువైపోవడానికి ముఖ్య కారణము ఏమిటి?

జవాబు:- మాలిన్యము చేరడం వల్ల విలువ తగ్గిపోతుంది. ఏ విధంగా బంగారములో లోహాలను కలిపి నగలను తయారుచేయడం ద్వారా దాని విలువ తగ్గిపోతుందో, అదే విధంగా సత్యమైన బంగారముగా ఉండే ఆత్మలో ఎప్పుడైతే అపవిత్రతతో కూడిన మాలిన్యము చేరుతుందో, అప్పుడు దాని విలువ తగ్గిపోతుంది. ఈ సమయములో తమోప్రధాన ఆత్మకు ఎటువంటి విలువా లేదు. శరీరానికి కూడా ఎటువంటి విలువా లేదు. ఇప్పుడు మీ ఆత్మ మరియు శరీరము, రెండూ స్మృతి ద్వారా విలువైనవిగా తయారవుతున్నాయి.

పాట:- ఈ రోజు ఉదయముదయమే ఎవరు వచ్చారు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకునేందుకు మీరు ఏదైతే చెప్తారో అదే చేయండి, ఈ పురుషార్థము చేయాలి, మోహజీతులుగా అవ్వాలి.
2. సదా స్మృతిలో ఉండాలి - మేము శాంతిసాగరుని పిల్లలము, మేము శాంతిలో ఉండాలి. నోటిలో నాణెము వేసుకోవాలి. నిర్లక్ష్యములో మీ సమయాన్ని వృధా చేసుకోకండి.

వరదానము:- సంగఠన రూపీ కోటను దృఢముగా చేసే సర్వుల స్నేహీ, సంతుష్ట ఆత్మ భవ

సంగఠన శక్తి విశేషమైన శక్తి. ఐక్యతతో ఉన్న సంగఠన రూపీ కోటను ఎవ్వరూ కదిలించలేరు. కానీ దీనికి ఆధారమేమిటంటే - ఒకరికొకరు స్నేహీలుగా అయి సర్వులకు గౌరవాన్ని ఇవ్వడము మరియు స్వయం సంతుష్టులుగా ఉంటూ సర్వులను సంతుష్టము చేయడము, ఎవరూ డిస్టర్బ్ అవ్వకూడదు మరియు ఎవరూ డిస్టర్బ్ చేయకూడదు. అందరూ ఒకరికొకరు శుభ భావన మరియు శుభ కామన యొక్క సహయోగాన్ని ఇచ్చుకుంటూ ఉండాలి. అప్పుడు కోట దృఢముగా అయిపోతుంది. సంగఠన శక్తియే విజయానికి విశేష ఆధార స్వరూపము.

స్లోగన్:- ఎప్పుడైతే ప్రతి కర్మ యథార్థముగా మరియు యుక్తియుక్తముగా ఉంటుందో, అప్పుడు పవిత్ర ఆత్మ అని అంటారు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

సంకల్ప శక్తిని జమ చేసుకుని శ్రేష్ఠమైన సేవకు నిమిత్తులుగా అవ్వండి

ఇప్పటి నుండి ఇది చేస్తాము, ఇలా చేస్తాము, తప్పకుండా చేస్తాము, చేసి చూపిస్తాము... అని పిల్లలు ప్రతి ఒక్కరూ స్వయము కొరకు మరియు సేవ కొరకు ఉత్సాహముతో మంచి-మంచి సంకల్పాలను ఏవైతే చేస్తారో, ఇలాంటి శ్రేష్ఠ సంకల్పాల బీజాలను ఏవైతే నాటుతారో, ఆ సంకల్పాలను అనగా బీజాలను ప్రాక్టికల్ లోకి తీసుకువచ్చే పాలనను చేస్తూ ఉండండి, అప్పుడు ఆ బీజాలు ఫల స్వరూపముగా అవుతాయి.

"మధురమైన పిల్లలూ - దేహాభిమానాన్ని వదిలి దేహీ-అభిమానులుగా అవ్వండి, దేహీ-అభిమానులనే ఈశ్వరీయ సాంప్రదాయము వారు అని అంటారు"

ప్రశ్న:- పిల్లలైన మీరు ఇప్పుడు ఏ సత్సంగమునైతే చేస్తున్నారో, ఇది ఇతర సత్సంగాలకంటే అతీతమైనది, ఎలా?

జవాబు:- ఆత్మ మరియు పరమాత్మల జ్ఞానమును వినే సత్సంగము ఇది ఒక్కటే. ఇక్కడ ఉండేది చదువు. లక్ష్యము, ఉద్దేశ్యము కూడా ఎదురుగా ఉంది. ఇతర సత్సంగాలలో చదువు కూడా ఉండదు, అలాగే లక్ష్యము, ఉద్దేశ్యము కూడా ఉండదు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఒక్క తండ్రి ఇచ్చే సుమతముపై నడుస్తూ మనుష్యుల నుండి దేవతలుగా తయారవ్వాలి. ఈ మనోహరమైన సంగమయుగములో స్వయాన్ని పురుషోత్తములుగా, పారసబుద్ధి కలవారిగా తయారుచేసుకోవాలి.
2. ఏడు రోజుల భట్టీలో కూర్చుని పతిత బుద్ధిని పావన బుద్ధిగా తయారుచేసుకోవాలి. సత్యమైన తండ్రి నుండి సత్యనారాయణుని సత్య కథను విని నరుని నుండి నారాయణునిగా అవ్వాలి.

వరదానము:- ప్రతి ఖజానాను తండ్రి డైరెక్షన్ల అనుసారముగా కార్యములో వినియోగించే నిజాయితీ కలవారిగా మరియు నమ్మకస్థులుగా కండి

నిజాయితీ కలవారు మరియు నమ్మకస్థులు అని ఎవరిని అంటారంటే, ఎవరైతే తండ్రి నుండి ప్రాప్తించిన ఖజానాలను తండ్రి డైరెక్షన్లు లేకుండా ఏ కార్యములోనూ వినియోగించరో వారు. ఒకవేళ సమయమును, వాణిని, కర్మను, శ్వాసను మరియు సంకల్పాన్ని పరమతము లేక సాంగత్య దోషము కారణముగా వ్యర్థముగా పోగొడితే, స్వచింతనకు బదులుగా పరచింతన చేస్తే, స్వమానానికి బదులుగా ఏ రకమైన అభిమానములోకైనా వస్తే, శ్రీమతానికి బదులుగా మన్మతము ఆధారముగా నడుచుకుంటే, వారిని నిజాయితీ కలవారు అని అనరు. ఈ ఖజానాలన్నీ విశ్వ కళ్యాణము కొరకు లభించాయి, అందుకే వాటిని ఆ కార్యము కోసమే వినియోగించాలి, దీనినే నిజాయితీ కలవారిగా ఉండడము అని అంటారు.

స్లోగన్:- అపోజిషన్ అనేది మాయతో చేయాలి, ధైవీ పరివారముతో కాదు.

అవ్యక్త ప్రేరణలు

సంకల్ప శక్తిని జమ చేసుకుని శ్రేష్ఠమైన సేవకు నిమిత్తులుగా అవ్వండి

ఆత్మలందరూ ఒకే అనంతమైన పరివారానికి చెందినవారు, మన పరివారానికి చెందిన ఏ ఆత్మ కూడా వరదానము నుండి వంచితమవ్వకూడదు - ఇటువంటి ఉల్లాస-ఉత్సాహాలతో కూడిన శ్రేష్ఠ సంకల్పాలు మనసులో సదా ఉండాలి. మీ ప్రవృత్తిలోనే బిజీగా ఉండకూడదు. అనంతమైన స్టేజిపై స్థితులై అనంతమైన ఆత్మల సేవ చెయ్యాలి అన్న శ్రేష్ఠ సంకల్పాన్ని చెయ్యండి, ఇదే సఫలతకు సహజమైన సాధనము.

11-07-25 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మొట్టమొదట అందరికీ తండ్రి యొక్క యథార్థ పరిచయాన్ని ఇచ్చి గీతా భగవానుడి గురించి నిరూపించండి, అప్పుడు మీ పేరు ప్రసిద్ధమవుతుంది"

ప్రశ్న:- పిల్లలైన మీరు నాలుగు యుగాలలోనూ చక్రములో తిరిగారు, దీనికి గుర్తుగా భక్తిలో ఒక ఆచారము కొనసాగుతూ వస్తోంది, అది ఏమిటి?

జవాబు:- మీరు నాలుగు యుగాలలోనూ చక్రములో తిరిగారు, దానికి గుర్తుగా వారు అన్ని శాస్త్రాలు, చిత్రాలు మొదలైనవాటిని రథములో పెట్టి నలువైపులా తిప్పుతారు, ఆ తర్వాత ఇంట్లోకి తీసుకువచ్చి పడుకోబెడతారు. మీరు బ్రాహ్మణులుగా, దేవతలుగా, క్షత్రియులుగా... అవుతారు. ఈ చక్రానికి గుర్తుగా వారు ఆ రథాన్ని అలా తిప్పుతారు, ఇది కూడా ఒక ఆచారము.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మమ్మల్ని భగవంతుడు చదివిస్తున్నారు అని సదా ఇదే నషాలో మరియు సంతోషములో ఉండాలి. ఏ విషయములోనూ సంశయబుద్ధి కలవారిగా అవ్వకూడదు. శుద్ధ అహంకారమును ఉంచుకోవాలి.
2. సూక్ష్మవతనము యొక్క విషయాలలో ఎక్కువ ఆసక్తిని ఉంచుకోకూడదు. ఆత్మను సతోప్రధానముగా తయారుచేసుకునేందుకు పూర్తి పురుషార్థము చేయాలి. పరస్పరం ఒకరికొకరు సలహాలను ఇచ్చుకుని అందరికీ తండ్రి యొక్క యథార్థ పరిచయాన్ని ఇవ్వాలి.

వరదానము:- పాస్ విత్ హానర్‌గా అయ్యేందుకు పురుషార్థము యొక్క వేగాన్ని తీవ్రతరముగా మరియు బ్రేక్‌ను శక్తిశాలిగా ఉంచుకునే యథార్థ యోగీ భవ

వర్తమాన సమయమనుసారముగా పురుషార్థము యొక్క వేగము తీవ్రతరముగా మరియు బ్రేక్ శక్తిశాలిగా ఉండాలి, అప్పుడే అంతిమములో పాస్ విత్ హానర్‌గా అవ్వగలుగుతారు ఎందుకంటే ఆ సమయములోని పరిస్థితులు బుద్ధిలో అనేక సంకల్పాలను తీసుకువచ్చేవిగా ఉంటాయి. ఆ సమయములో అన్ని సంకల్పాలకు అతీతముగా ఏక సంకల్పములో స్థితులయ్యే అభ్యాసము కావాలి. ఏ సమయములోనైనా బుద్ధి విస్తారములోకి వెళ్ళిపోతూ ఉంటే, ఆ సమయములో దానిని స్టాప్ చేసే ప్రాక్టీస్ చేయాలి. స్టాప్ చేయగానే స్టాప్ అయిపోవాలి. ఎంత సమయము కావాలంటే అంత సమయము బుద్ధిని ఏక సంకల్పములో స్థితి చేయగలగాలి - ఇదే యథార్థ యోగము.

స్లోగన్:- మీరు ఆజ్ఞాకారీ సేవాధారులు, అందుకే నిర్లక్ష్యముగా ఉండలేరు, సేవాధారి అనగా సదా సేవలో ఉపస్థితులై ఉండేవారు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

సంకల్ప శక్తిని జమ చేసుకుని శ్రేష్ఠమైన సేవకు నిమిత్తులుగా అవ్వండి

ఏ విధంగా ఇంజెక్షన్ ద్వారా రక్తములో శక్తిని నింపుతారో, అలా మీ శ్రేష్ఠ సంకల్పము ఇంజెక్షన్‌లా పని చేస్తుంది. సంకల్పము ద్వారా సంకల్పములో శక్తి రావాలి - ఇప్పుడు ఈ సేవ యొక్క అవసరము చాలా ఉంది. స్వయము యొక్క రక్షణ కొరకు కూడా శుభమైన మరియు శ్రేష్ఠ సంకల్పాల శక్తిని మరియు నిర్భయతా శక్తిని జమ చేసుకోండి, అప్పుడే అంతిమము చక్కగా ఉంటుంది మరియు అనంతమైన కార్యములో సహయోగులుగా అయ్యి అనంతమైన విశ్వ రాజ్యాధికారులుగా అవ్వగలుగుతారు.

"మధురమైన పిల్లలూ - మీరు సత్యాతి-సత్యమైన వైష్ణవులుగా అవ్వాలి, సత్యమైన వైష్ణవులు భోజనము యొక్క పథ్యముతోపాటు పవిత్రముగా కూడా ఉంటారు"

ప్రశ్న:- ఏ అవగుణము గుణముగా పరివర్తన చెందినట్లయితే నావ ఆవలి తీరానికి చేరుకోగలదు?

జవాబు:- అన్నింటికన్నా పెద్ద అవగుణము మోహము. మోహము కారణంగా సంబంధీకుల స్మృతి సతాయిస్తూ ఉంటుంది. ఎవరి సంబంధీకులైనా మరణించినట్లయితే 12 నెలల వరకు వారిని తలచుకుంటూ ఉంటారు. ముఖాన్ని కప్పుకుని ఏడుస్తూ ఉంటారు, వారి స్మృతి కలుగుతూ ఉంటుంది. అదే విధంగా ఒకవేళ తండ్రి స్మృతి సతాయించినట్లయితే, రాత్రి-పగలు మీరు తండ్రిని స్మృతి చేసినట్లయితే మీ నావ ఆవలి తీరానికి చేరుకుంటుంది. ఏ విధంగా లౌకిక సంబంధీకులను స్మృతి చేస్తారో, అదే విధంగా తండ్రిని స్మృతి చేసినట్లయితే అది అహో సౌభాగ్యము...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ విధంగా తండ్రి అపకారులకు కూడా ఉపకారము చేస్తారో, అలా తండ్రిని ఫాలో చేయాలి. ఎవరైనా ఏదైనా అంటే వినీ విననట్లుగా వదిలేయాలి, చిరునవ్వుతో ఉండాలి. ఒక్క తండ్రి నుండే వినాలి.
2. సుఖవంతులుగా అయి అందరికీ సుఖాన్ని ఇవ్వాలి, పరస్పరం కొట్లాడుకోవడము-గొడవపడడము చేయకూడదు. వివేకవంతులుగా అయి తమ జోలెను అవినాశీ జ్ఞాన రత్నాలతో నింపుకోవాలి.

వరదానము:- సాగరుని లోతుల్లోకి వెళ్ళి అనుభవము రూపీ రత్నాలను ప్రాప్తి చేసుకునే సదా సమర్థ ఆత్మా భవ

సమర్థ ఆత్మలుగా అయ్యేందుకు యోగము యొక్క ప్రతి విశేషతను, ప్రతి శక్తిని మరియు జ్ఞానానికి సంబంధించిన ప్రతి ఒక్క ముఖ్యమైన పాయింటును అభ్యాసము చేయండి. అభ్యాసంలో ఉండేవారు, ప్రేమలో నిమగ్నమై ఉండే ఆత్మల ఎదురుగా ఏ రకమైన విఘ్నము నిలవలేదు అందుకే అభ్యాసము యొక్క ప్రయోగశాలలో కూర్చోండి. ఇప్పటివరకు జ్ఞాన సాగరము, గుణాల సాగరము, శక్తుల సాగరములలో పై-పైన అలలలో తేలియాడుతూ ఉన్నారు, కానీ ఇప్పుడు సాగరము లోతుల్లోకి వెళ్ళండి అప్పుడు అనేక రకాల విచిత్రమైన అనుభవాల యొక్క రత్నాలను ప్రాప్తి చేసుకునే సమర్థ ఆత్మలుగా అవుతారు.

స్లోగన్:- అశుద్ధతయే వికారాల రూపీ భూతాలను ఆహ్వానిస్తుంది అందుకే సంకల్పాల ద్వారా కూడా శుద్ధంగా అవ్వండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

సంకల్ప శక్తిని జమ చేసుకుని శ్రేష్ఠమైన సేవకు నిమిత్తులుగా అవ్వండి

ఏ విధంగా బ్రహ్మాబాబా విశేషంగా శ్రేష్ఠ సంకల్పాల ద్వారా పిల్లలను ఆహ్వానించారు అనగా రచనను రచించారు. ఈ సంకల్పాల రచన కూడా తక్కువైనదేమీ కాదు. శ్రేష్ఠ శక్తిశాలి సంకల్పాలు ప్రేరేపించి రకరకాల ధర్మాలకు చెందిన పరదాల నుండి వారిని బయటకు తీసి సమీపంగా తీసుకువచ్చాయి. అదే విధంగా పిల్లలైన మీరు కూడా శక్తిశాలి శ్రేష్ఠ సంకల్పధారులుగా అవ్వండి. తమ సంకల్ప శక్తిని ఎక్కువగా ఖర్చు చేయకండి, వ్యర్థంగా పోగొట్టుకోకండి. శ్రేష్ఠ సంకల్పాల ద్వారా ప్రాప్తి కూడా శ్రేష్ఠంగా ఉంటుంది.

13-07-25 ప్రాతఃముర‌ళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-03-02-2006 మధువనం

"పరమాత్మ ప్రేమలో సంపూర్ణ పవిత్రత యొక్క ఎటువంటి స్థితిని తయారుచేసుకోండి అంటే అందులో వ్యర్థము యొక్క నామ రూపాలు ఉండకూడదు"

- ఈ రోజు బాప్‌దాదా నలువైపులా కల తమ ప్రభు ప్రియమైన పిల్లలను చూస్తున్నారు. మొత్తము విశ్వములోని కోట్లలో ఎన్నుకోబడిన కొద్దిమంది ఈ పరమాత్మ ప్రేమకు అధికారులుగా అవుతారు.
- తండ్రి మనసుకు ఇష్టమైన స్థితియే సంపూర్ణ పవిత్రత. సంపూర్ణ పవిత్రత లెక్కలో చూస్తే వ్యర్థ సంకల్పాలు, ఇది కూడా సంపూర్ణత కాదు. నాకు పేరు, గౌరవము, ప్రతిష్ట కావాలి, ఈ నాది అన్నది అభిమానము రూపాన్ని ధరిస్తుంది. ఈ వ్యర్థ సంకల్పాలు కూడా సంపూర్ణత నుండి దూరం చేస్తాయి. వ్యర్థ సంకల్పాలు రావడానికి ఇవే కారణాలు అవుతాయి.
- నేను బాలకుడిని మరియు యజమానిని, ఈ స్మృతిలో సదా ఉండండి. చెక్ చేసుకోండి, ఖజానాలకు కూడా యజమానిని, అలాగే స్వరాజ్యానికి కూడా యజమానిని.
- ఎవరు మిమ్మల్ని చూసినా ముఖము ద్వారా, నడవడిక ద్వారా భాగ్యవంతులుగా కనిపించాలి, అప్పుడే పిల్లలైన మీ ద్వారా తండ్రి ప్రత్యక్షత జరుగుతుంది. ఎంతెంతగా స్వయం అనుభవంలో ఉంటారో, అంతగా ఇతరులకు కూడా అనుభవము చేయించగలరు.
- ఇప్పుడు కంబైండ్ సేవ చెయ్యండి. కేవలం శబ్దం ద్వారానే కాదు, కానీ శబ్దంతో పాటు అనుభవీ మూర్తులుగా అయి అనుభవం చేయించే సేవను కూడా చేయండి. ఏదో ఒక శాంతి యొక్క అనుభవం, సంతోషం యొక్క అనుభవము, ఆత్మిక ప్రేమ యొక్క అనుభవము...

వరదానము:- సైలెన్సు శక్తి ద్వారా సెకండులో ముక్తి మరియు జీవన్ముక్తిని అనుభవం చేయించే విశేష ఆత్మ భవ

విశేష ఆత్మల చివరి విశేషత - సెకండులో ఏ ఆత్మనైనా ముక్తి మరియు జీవన్ముక్తి యొక్క అనుభవీలుగా చేసేస్తారు. కేవలం మార్గాన్ని తెలియజేయడమే కాదు, కానీ ఒక్క సెకండులో శాంతి లేక అతీంద్రియ సుఖము యొక్క అనుభవాన్ని చేయిస్తారు. జీవన్ముక్తి యొక్క అనుభవము సుఖము మరియు ముక్తి యొక్క అనుభవము శాంతి. కావున ఎవరు ఎదురుగా వచ్చినా సరే వారు సెకండులో దీనిని అనుభవం చేయాలి - ఎప్పుడైతే అటువంటి స్పీడ్ ఉంటుందో అప్పుడు సైన్సు పైన సైలెన్సు యొక్క విజయాన్ని చూస్తూ అందరి నోటి నుండి వావ్-వావ్ అనే శబ్దం వెలువడుతుంది మరియు ప్రత్యక్షత యొక్క దృశ్యము ఎదురుగా వస్తుంది.

స్లోగన్:- తండ్రి యొక్కప్రతి ఆజ్ఞపై స్వయాన్ని బలిహారం చేసుకునేటువంటి సత్యమైన దీపపు పురుగులుగా అవ్వండి.

అవ్యక్త ప్రేరణలు

సంకల్ప శక్తిని జమ చేసుకుని శ్రేష్ఠమైన సేవకు నిమిత్తులుగా అవ్వండి

ఇప్పుడు ఎలాగైతే వాచా ద్వారా డైరెక్షన్లు ఇవ్వాల్సి వస్తుందో, అలా శ్రేష్ఠ సంకల్పాల ద్వారా మొత్తము కార్య వ్యవహారాలు నడవగలవు. సైన్స్ వారు కింద భూమి నుండి పై వరకు డైరెక్షన్లను తీసుకుంటూ ఉంటారు, మరి మీరు శ్రేష్ఠ సంకల్ప శక్తి ద్వారా మొత్తము కార్య వ్యవహారాలను నడిపించలేరా! ఎలాగైతే మాటల ద్వారా విషయాన్ని స్పష్టం చేస్తారో, అలాగే ముమ్మందు సంకల్పాల ద్వారా మొత్తము కార్య వ్యవహారాలన్నీ నడుస్తాయి, దీని కొరకు శ్రేష్ఠ సంకల్పాల స్టాక్‌ను జమ చేసుకోండి.